
అడల్ట్స్ ఓన్లీ కథ A

# అయితే... తప్పేంటి?

శ్రీధర్ భద్రంరాజు



''ఎలా ఉంది ప్రాక్టీసు?'' మిత్రులు నలుగురూ ఒకరినొకరు పలకరించుకున్నారు. వాళ్లు పలకరించుకోవడానికి ఒకే ప్రశ్న ఉపయోగించడాన్ని బట్టే వారంతా ఒకే వృత్తికి చెందినవారనుకుంటే పొరపాటు పడ్డట్టే. ఆ మిత్రులలో ఒకరు డాక్టరు, మరొకరు చార్టర్డ్ ఎకౌంటెంట్, మరొకరు ఇంజనీరు, వేరొకరు లాయరు. వాళ్ల పరిచయం కూడా చిత్రంగా జరిగింది. వారు కొత్తగా ప్రాక్టీస్ పెడుతున్న రోజుల్లో ఒక కేసులో ఆ నాలుగు వృత్తులకు సంబంధించిన వారి అవసరం పడింది. దాంతో ఈ నలుగురూ ఆ కేస్ తీసుకుని డీల్ చేసి వచ్చిన డబ్బును సమానంగా తీసుకున్నారు. అలా మొదలైన వారి పరిచయం స్నేహంగా మారి గత పధ్నాలుగు సంవత్సరాలుగా కొనసాగుతూ ఉంది.

''అన్ని సంవత్సరాలపాటు స్నేహంగా ఎలా ఉండగలిగారు? బోర్ కొట్టలేదా?'' అని ఎవరైనా అడిగితే..

''నాలుగు రకాల వృత్తుల వాళ్లం. తెలుసుకోవడానికి చాలా విషయాలు ఉంటాయి. ఇంకో నలభై ఏళ్లయినా మా స్నేహానికి ఢోకా ఉండదు'' అంటూ ధీమాగా నవ్వేస్తారా మిత్రులు. నిజంగానే ఆ స్నేహితుల్లో ఒకరి వృత్తికి సంబంధించిన ప్రాథమిక విషయాలన్నీ మిగతా వారికి తెలుసు. బి.పి. ఒక్కసారిగా ఎందుకు పడిపోతుందో సి.ఎ. వివరించి చెప్పగలడు. బెయిల్ ఎలా తీసుకోవాలో డాక్టరు సలహా ఇవ్వగలడు. ప్రతి వారం ఆ మిత్ర బృందం కలిసి కూర్చుని ముచ్చటించుకుంటూ ఉంటారు. అభిప్రాయాలను పంచుకుంటూ ఉంటారు. ఇదిగో ఇదీ అలాంటి సందర్భమే.

''మొన్న నా క్లినిక్‌కు ఒకావిడ వచ్చింది'' అన్నాడు డాక్టరు తాను చెప్పాలనుకుంటున్న దానికి ఉపోద్ఘాతంగా.

''ఊ.. ఏంటట విషయం?'' అడిగాడు ఇంజినీరు.

''చాలా విచిత్రంగా మాట్లాడింది. నేనింతవరకూ అలాంటి మనిషిని చూడలేదు. అసలామె ప్రవర్తన నాకెటూ అర్థం కాలేదు.''

★ ★ ★

''చెప్పండి.. ఏమిటి మీ ప్రాబ్లెం?'' డాక్టరు అడిగాడు.

''మాకు పెళ్లయి ఆరేళ్లయింది. ఇంతవరకూ పిల్లలు కలుగలేదు'' అందామె.

ఆమెకు సుమారుగా ముప్పై ఏళ్లు ఉండవచ్చు. రూపం ఆకర్షణీయంగా ఉంది.

''ఇంతకు ముందు టెస్టులేమయినా చేయించారా?''

''ఊ. చేయించాము. ప్రాబ్లెం మా వారిలో ఉందని చెప్పారు.''

''మరి మీరొక్కరే వచ్చారేం?'' సందేహంగా అడిగాడు డాక్టరు.


''చికిత్స

చేసినా ఫలితం ఉండదని కూడా చెప్పారు'' అన్నదామె.

''మరి మీరు... ఇక్కడికి?'' అర్థోక్తిలో ఆగాడు డాక్టర్. అతనికి ఆమె సమస్య ఏమిటో అర్థం కావడం లేదు.

''మీరొక హెల్ప్ చేయగలరా?'' అభ్యర్థనగా అడిగిందామె.

''హెల్ప్ చేయాలా? ట్రీట్‌మెంట్ చేయాలా''



## నాకేం తెలీదు

**ఇప్పుడు రూమర్ల జడివానలో తడిసి ముద్దయిపోతోంది ప్రీతీ జింగ్యానీ. 'నా మీద ఎవరో బురద జల్లుతున్నారు. ఇంతకు ముందు నాకూ అఫ్తాబ్‌కి లింక్ పెట్టారు. ఇప్పుడేమో నేనూ ముస్తాక్ నడియాడ్‌వాలా పెళ్ళి చేసుకుంటున్నామని రాసేశారు. ఇవన్నీ పచ్చి అబద్ధాలు. నాకేం తెలీదు. ఇవన్నీ చూస్తుంటే నా కెరీర్‌ని ఇబ్బందుల్లో పడేయాలని చూస్తున్నారు. వారి కుతంత్రాలు నన్నేం చేయలేవు. నాగురించి అందరికీ తెలుసు' అని రుసరుసలాడుతోంది ప్రీతీ. వానొచ్చాక బురదపడకుండా ఉంటుందా?**

డాక్టర్ మనసు నిండా సందేహాలే.

''ట్రీట్‌మెంట్ చేస్తున్నట్టు హెల్ప్ చేయాలి''

''అంటే?'' డాక్టర్‌కు కాస్త చిరాకు వేసింది.

''మా వారి సమస్యను నయం చేయొచ్చని ట్రీట్‌మెంట్ ఇస్తున్నట్లు నటించాలి''

''వ్వాట్?'' డాక్టర్ అదిరిపడ్డాడు.

''ఇక ఆయనకు పిల్లలు పుట్టే అవకాశం లేదు. కానీ పిల్లలంటే నాకు చాలా ఇష్టం.''

''కానీ దానికి నేను నటించాల్సిన అవసరం ఏమిటి?''

''మా పెళ్లికి ముందే నేనొక వ్యక్తిని ప్రేమించాను. అతని ద్వారా ఒక పిల్లవాడిని కనాలనుకుంటున్నాను. అందుకని మీరు మా వారికి ట్రీట్‌మెంట్ ఇస్తున్నట్లు నటిస్తే...''

''ఊ, నటిస్తే?''

''ఆ ట్రీట్‌మెంటు వల్ల తన సమస్య తొలగిపోయిందని, అందువల్లే పిల్లవాడు పుట్టాడని నా భర్త అనుకుంటాడు.''

డాక్టర్‌కు విషయమంతా అర్థమైంది. 'గెటౌట్' అని అందామన్న కోరికను బలవంతంగా ఆపుకున్నాడు. తానో డాక్టర్‌నని గుర్తొచ్చి మామూలుగా అయ్యాడు.

''మీరు కలవాల్సింది నన్ను కాదు.. ఒక మంచి సైకియాట్రిస్టును.''

''మీరలా అంటారని నాకు తెలుసు. కానీ మీరు సమస్యను ఒక కోణంలో నుండి మాత్రమే చూస్తున్నారు'' అన్నదామె.

''అంటే మీరు ఏ తప్పూ చేయడం లేదని మీరు అనుకుంటున్నారా?''

''తప్పుఒప్పుల గురించి నేను మాట్లాడటం లేదు. నాకు పిల్లలంటే ప్రాణం. కాబట్టి ఒక పిల్లవాడు కావాలనుకుంటున్నాను''

''అయితే మీరు మీ భర్త నుండి చట్టప్రకారం విడిపోయి మీరు ప్రేమించిన వ్యక్తినే పెళ్లి చేసుకోవచ్చు కదా. పిల్లలు పుట్టరనే కారణమయితే విడాకులు త్వరగా మంజూరవుతాయి కూడా.''

''నేను ప్రేమించిన వ్యక్తికి పెళ్లయింది. ఇద్దరు పిల్లలు కూడా.''

''మైగాడ్... పెళ్లయిన వ్యక్తా?'' ఆశ్చర్యపోయాడు డాక్టర్.

''ఇదంతా అతనికి ఇష్టమేనా?''

''ఇష్టమే'' చెప్పిందామె.

''అసలు మీరు ఇదంతా ఆలోచించకుండా ఏ అనాథ శరణాలయం నుండో ఒక బాబును తీసుకోవచ్చు కదా.''

''అంత విశాల భావాలు నాకు లేవు'' నిర్మొహమాటంగా అంది.

''పిల్లలు కలిగేందుకు ఇప్పుడు చాలా ఆధునిక విధానాలు అందుబాటులో ఉన్నాయి. వాటిని ప్రయత్నించండి.''

''ఇది కూడా ఒక ఆధునిక విధానమేనని నేను అనుకుంటున్నాను'' అంటున్న ఆమె మాటలు విని నవ్వాలో, ఏడవాలో అర్థం కాలేదు డాక్టర్‌కు.

''డాక్టర్, నేను నా భర్తకు టైంకు అన్నీ అందిస్తున్నాను. ఆయనకు ఏ అసౌకర్యం కలుగకుండా చూసుకుంటున్నాను. ఒక భార్య ఒక భర్తకు ఎంత సంతోషాన్ని, ఎంత సంతృప్తిని అందించగలదో అంత సంతోషాన్ని, సంతృప్తిని నేను ఆయనకు అందిస్తున్నప్పుడు నేను చేయబోయేది పెద్ద తప్పు కాదని నేను అనుకుంటున్నాను.''

విభ్రమంగా చూస్తుండిపోయాడు డాక్టర్. తనకు అనుకూలంగా వాదనను ఎంత పటిష్టంగా వినిపిస్తుందోనని అనుకుంటున్నాను.

''చూడండి. మీకు సలహా ఇవ్వాలని నేను అనుకోవడం లేదు. నా వృత్తి అది కాదు. ఆ మాటకొస్తే మీరు నా దగ్గరకు వచ్చింది అందుకు కాదు. కానీ మీకో విషయం చెప్పాలనుకుంటున్నాను''.

''చెప్పండి డాక్టర్.''

''ప్రతి మనిషికి కొన్ని విలువలుంటాయి. అందునా నైతిక విలువలనేవి తప్పనిసరి. మీరు వాటిని వదిలిపెట్టేశారు. ఒక మనిషిగా నేనూ వాటి ప్రాధాన్యతను వదిలిపెట్టవచ్చేమో కానీ నా వృత్తికి కొన్ని విలువలనేవి ఉన్నాయి. వాటిని కాపాడాల్సిన బాధ్యత ఒక డాక్టర్‌గా నా మీద ఉంది. కాబట్టి నేనీ పని చేయలేను. మీరిక వెళ్లవచ్చు.''

★ ★ ★

''ఇందులో అర్థం కాకపోవడానికి ఏముంది?'' అన్నాడు లాయరు.

''అనాథ బాలుడిని దత్తత తీసుకునేంత విశాలభావాలు లేవని చెప్పిన ఆమెకు పరాయి పురుషుని ద్వారా పిల్లలు కనాలన్నంత విశాల భావాలు ఎలా ఉన్నాయా అని?'' అన్నాడు డ్నాక్టరు.

''ఏ మనిషైనా తప్పు చేద్దామనుకున్నప్పుడు మొదట భయపడతాడు. సందేహిస్తాడు. కానీ చిన్నగా ఆ పరిస్థితికి అలవాటు పడి ఒక విధమైన ట్రాన్స్‌లోకి వెళతాడు. తరువాత నుండి తను చేసే ప్రతీదీ కరెక్టే అనుకుంటూ భ్రమలో ఉండిపోతాడు. అందుకు అనుకూలంగా ఒక వాదనను నిర్మించుకుంటాడు. ఎవరైనా అతనితో వాదిస్తే అతని అభిప్రాయం మారదు సరికదా. ఆ వాదన నుండి కొత్త పాయింట్లు తీసుకొని ఇక నుండీ తన వాదనను మరింత కట్టుదిట్టం చేసుకుంటాడు. నీ దగ్గరకు వచ్చినామె పరిస్థితి అదే. ఆమె చేసేది తప్పని చెబితే వినే స్థితిలో లేదు. ఆమె వాదనలో కూడా ఏ తప్పూ లేదనుకుంటుంది'' అన్నాడు లాయరు.

''ఎక్కడ తప్పు ఉందంటావు?'' అడిగాడు డ్నాక్టర్.

''నేను నా భర్తకు అన్నీ అందిస్తున్నప్పుడు నేను చేయబోయేది తప్పు కాదని అంటుంది. కానీ ఆ అన్నీ కేవలం భర్తకు మాత్రమే అందించడం లేదే. దాంపత్య బంధాన్ని ఆమె ఉల్లంఘించినట్లే. పైగా సాంఘిక భద్రత కోసం భర్త తోడు కోరుకుంటుంది. పిల్లలంటే అంత ఇష్టం ఉన్నప్పుడు భర్త నుంచి విడిపోయి ప్రేమికుడితో పిల్లలు కనొచ్చు కదా. కానీ సమాజానికి తన బిడ్డకు తండ్రిగా పరిచయం చేయడానికి మాత్రమే భర్తను వాడుకుంటుంది. మొత్తానికి ఈ వ్యవహారం నుండి సాధ్యమైనంత ఎక్కువ లాభం పొందాలని చూస్తుంది. కాబట్టి ఆమె ప్రవర్తనలోనూ, వాదనలోనూ తప్పుంది'' అన్నాడు లాయరు.

''నన్నడిగితే ఆమె భర్తలోనే తప్పుందంటాను'' అన్నాడు సి.ఎ.

''భర్తలోనా? అదెలా?'' ఆశ్చర్యంగా అడిగాడు డ్నాక్టర్.

''పెళ్లికి ముందు ఆమె ప్రవర్తన ఎలా అయినా ఉండనీ, కానీ పెళ్లయ్యాక ఆమె ధ్యాసంతా తనమీదే ఉండేలా ఆమె భర్త ప్రవర్తించగలగాలి. భర్త గురించి తప్ప మరో వ్యక్తి గురించి తలపులు రాకుండా చేయగలగాలి. పిల్లలు పుట్టలేదు కాబట్టే మళ్లీ తన ప్రేమికుని గురించి ఆలోచించింది. అతని ద్వారా అయినా పిల్లలు కనాలనుకుంది. ఆమె తప్పు లేదని అనను. కానీ ఇందులో ఆమె భర్త పాత్రే ఎక్కువ'' అన్నాడు సి.ఎ.

''నువ్వేమంటావు?'' ఇంజనీరును అడిగాడు డ్నాక్టర్.

''ఈ మొత్తం వ్యవహారంలో ఎవరిది తప్పు అని తేల్చాల్సి వస్తే ప్రేమికుడిదే తప్పు అని చెప్తాను. ప్రేమకు ఉండాల్సిన ప్రాథమిక లక్షణం ధైర్యం. అది లేకుండా ప్రేమించి ఆమె వేరే పెళ్లి చేసుకున్నాక తనూ వేరే పెళ్లి చేసుకోవడం పెద్ద తప్పు. ప్రేమకు గమ్యం పెళ్లి మాత్రమే కావాలి. 'కానీ', 'ఏమయిందంటే', 'అసలు', 'నిజంగా' ఇలాంటి సంజాయిషీలు ఇచ్చేందుకు ప్రయత్నించడం నీచం. పోనీ అంతటితో ఊరుకోకుండా ఇప్పుడు ఈమెకు పిల్లలు లేరనే కారణాన్ని ఆసరాగా తీసుకుని మళ్లీ ఆమె ఆలోచనల్లోకి దూరాడు. ఇంతకన్నా మనసు పడిన ఆడదాని మీద అత్యాచారం చేయడమే కాస్త నయం.'' అంటూ ముగించాడు ఇంజనీరు.

డ్నాక్టర్ ఆలోచనల్లో పడ్డాడు.

'ఎవరిది తప్పు? ఎవరిది ఒప్పు?''

'అసలేది తప్పు? ఏది కరెక్టు?'

★




## సలహా

**బొద్దుగా, ముద్దుగా ఉండే సంగీతని కదిపితే తిండి గురించే చెబుతుంది. అయితే ఆమె చెప్పే మెనూ చాలా తక్కువగా ఉంటుంది. 'నిజమే నేను తినేది చాలా తక్కువ. అయితే నేను ఎంత తక్కువ తిన్నా బాగా లావుగా అయిపోతుంటాను. నా శరీరతత్వం అలాంటిది మరి. రోజుకి రెండు గ్లాసుల పాలు, రెండు పుల్కాలు తింటాను. అయితే వారంలో ఓ రోజు నాకిష్టమైనవి తినేస్తుంటాను. డైటింగ్ లంటే నాకిష్టం ఉండదు. మన శరీరానికి కావాల్సినవి మనం అందించకపోతే అనారోగ్యాన్ని కొనితెచ్చుకోవాల్సిందే అని ఆరోగ్యసలహాలిస్తోంది సంగీత.**

